# దుర్లభమ్!

మల్లాది సూరిబాబు




"ఒక సామాన్య చతుష్పాదుడు. ఈ సకల చరాచర సృష్టికి మూల కారకుడైన చతుర్ముఖ బ్రహ్మని ఎదిరించడమే కాదు! ఆయన యిస్తానన్న వరాన్ని కూడా నిరాకరించాడు."

క్షణ కాలంలో యీ వార్త, త్రిమూర్తుల లోకాలు అన్నింటి లోను కారు చిచ్చులాగా వ్యాపించింది. ఎవ్వరికి కాలు నిలువలేదు - హుటాహుటి మనో వేగంతో ప్రయాణం చేసి - బ్రహ్మ సముఖంలో నిలచారు.

కారణం - సందర్భం ఏదైనా - పెద్దవారు -లోక నాయకులు తనకు

పెనిమిటికి సంబరం వేసింది.
వీరి గౌరవార్ధం నారద తుంబురులు, తమ గాన లహరితో అమరులను, అదృష్టవంతులను యీ జగత్ నాయకులను, అలరింపజేశారు వీనుల విందుచేశారు.

అప్సరసలు - అనన్యమైన తమ నాట్యవైదూష్యంతో - అక్కడ ఉన్నవారికి - అక్కడికి తరలి వచ్చిన వారికి కన్నుల పండుగ జేశారు!
వచ్చిన అతిధులు - అమృతం త్రాగి - ఆకలి దప్పికలు లేని వారైనా - సదాచారం - సాంప్రదాయం ప్రకారం వారికి - షడ్రోశోపేతంగా విందు భోజనాలు ఏర్పాటు అయ్యాయి.

విషయాన్ని తమ దివ్య దృష్టితో పసిగట్టిన శౌనకాది మునులు నైమిశారణ్యంలో. అంతవరకూ చెప్పుకుంటున్న - పురాణ గాథలు ఆపి, సూతుల వారిని కూడా వెంట బెట్టుకుని లిప్తకాలంలో - బ్రహ్మ ఎదుటకు వచ్చారు.

పిన్నలు, పెద్దలు, అందరూ వారికి నమస్కరించారు. వారు మనఃపూర్వకంగా ఆశీర్వదించారు.

విరించికి వీరిని చూడగానే అంతులేని ఆనందం కలిగి ఋషిగణానికి సగౌరంగా వినయంగా - స్వాగతం పలికాడు. అర్ఘ్యపాద్యాలు అయిన తరువాత - వాయు భక్షకులకు మినహామిగతా అందరికి వారికి ఇష్టమైన కందమూలములతో - సాత్త్విక విందు జరిగింది.

ఈ తతంగం అంతా పూర్తి అయిన తరువాత అందరి దృష్టి కథానాయకుడి మీదకు మరలింది.

"సమస్య ఏమిటి?" అని ఆగంతకులు ప్రశ్నించారు.

బ్రహ్మ చెప్పడం మొదలు పెట్టాడు.

"ఈ జీవుడు జీవన మరణాల వలయంలో చిక్కుకుని క్రిమి కీటకాది రూపాలన్నీ ధరించి, తన మంచి తనంతో, తన జీవితాన్ని యితరులకు సేవచేయడానికి వినియోగించాడు. ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కుకుంటూ వచ్చి, జంతుకోటిలో చాలా విశ్వాసంగల ప్రాణిగా పేరు పొందిన శునక రూపం ధరించాడు.

ఆ రూపంలో - ఈ జీవుని నడవడి ప్రదర్శించిన విశ్వాసం అకుంటితభక్తి - మా అందరికి ఎంతో ముచ్చట కలిగించింది. వరమిద్దామని సంకల్పం కలిగింది. పెద్దలను సంప్రదించాము. జంతువులకు దుర్లభమైన నరజన్మ ప్రసాదించవలసిందని సూచన వచ్చింది. సరేనన్నాను. మీరు యింకా కొంతకాలం, భూమండలం మీద ఉండవలసిన అవసరం వుంది. తరువాత మీకు జన్మరాహిత్యం లభిస్తుంది... అంత వరకూ మానవరూపం ధరించవలసిందని మాట మాత్రంగా చెప్పాను.... సంతోషంతో ఎగిరి గంతులేస్తుందని ఆశించాను. ససేమిరా వద్దని భీష్మించుకుని కూర్చున్నాడు.

పెద్దలు ఒక్క క్షణం మౌనం వహించారు. చివరకు, విశ్వామిత్రులవారు. "ఈ విషయంలో దత్తాత్రేయుల వారిని సంప్రదించండి. శునకాలను గురించి వారికి మంచి అవగాహన ఉంది" అని సలహా యిచ్చారు.

పెద్దలంతా కలిసి - అనసూయను - అత్రి మహా మునిని ప్రార్థించారు. వారు తదాస్తు! అని దీవించగానే దత్తాత్రేయులవారు సభా స్థలంలో అవధరించారు.
వారిని చూడగానే జీవుడు ఎంతో సంతోషించాడు. 'చెవులు నిక్కించాడు' తోక ఆడించాడు. ఆయన చుట్టూ తాప్రదక్షిణం చేశాడు క్షణ కాలం రెండు కాళ్ళ మీద నిలబడ్డాడు.

దత్తాత్రేయుడు చిరునవ్వుగా అడిగాడు.

వరం యిస్తానంటే - వద్దని ఎందుకు అన్నావు? 'వరం' అంటే - భక్తుడు కోరితే భగవంతుడు యిచ్చేది. అంతే కాని భక్తుడుకి యిష్టం లేని దాన్ని బలవంతంగా యిస్తానంటే దానిని 'వరమని' అనరు.
ఏమని అంటారు?
శాపమని అంటారు - నేను స్వర్గలోకానికి వచ్చింది పుణ్యఫలం అనుభవించడానికి కాని, శాపం పొంది - భూలోకానికి వెళ్ళడానికి కాదు!

ఉత్తమమైన నరజన్మ శాపమా?

జీవుడు వినయంగానే సమాధానం చెప్పాడు.

"మీరు యీ మధ్య కాలంలో - అంటే - కలియుగంలో - భూలోకంలోని మానవ జాతిని చూసినట్టులేదు. నరజన్మ మిగతా యుగాలలో దుర్లభము కావచ్చును - అతి ఉత్తమము కావచ్చును. కానీ ఈనాడు కాదు!

ఎందుకని?

అలనాడు వ్యాసుల వారు. యీనాడు అన్నమాచార్యుల వారు ఏమన్నారో ఒక్క క్షణం గుర్తుకు తెచ్చుకోండి!


## అందమె ఆనందం

అందమె ఆనందం ఆనందమె జీవిత మకరందం అంటోంది సోనాలి కులకర్ణి.

అందం అనేది ఇతరుల్ని ఆకర్షించడానికి మాత్రమే ఉపయోగపడేది అంటే పప్పులో కాలేసినట్టే! జీవితంలో మనం అందంగా వున్నాం అన్న ఫీలింగ్ ఖచ్చితంగా ఆత్మస్థైర్యాన్నిస్తుంది.

ఆత్మస్థైర్యం మనం చేసే పనుల్లో జయాన్ని సాధిస్తుంది అదే నా విజయరహస్యం నా అందమే అంటోంది ఈ అందాల భామ (మరి అందగత్తెలకి బ్రెయిను పనిచేయదంటారూ?)





ఏమన్నారు?

"ఈ కలియుగంలోని మానవులు అల్ప ఆయుష్షు కలవారని. అన్న గత ప్రాణులని! వాని వరుసలు ఎరుగరని! ధన సంపాదన కోసం విద్య నభ్యసిస్తారని - పండితుడు పామరుని దగ్గర ఊడిగం చేస్తాడని - అంతే కాదు అనుక్షణం. ఆత్మస్తుతి పరనింద!! ప్రత్యక్షంగా కపట ప్రేమ, పరోక్షంగా శత్రుత్వం! తనని తన వారిని ద్వేషిస్తూ తన విజ్ఞానాన్ని - వివేకాన్ని స్వజాతి నాశనానికి నిరంతరం - నిర్విరామ కృషి చేసే యీ జన్మ! ఉత్తమ జన్మా?

సాటివారి మీద అత్యాచారాలు - సామూహిక మానభంగాలు - అబలల సజీవ దహనాలు! బలవంతులు, బలహీనులను మట్టు పెట్టడం యివేగా - యీ మానవజాతి ఎక్కుతున్న మహోన్నత శిఖరాలు!! మీరు చెప్పిన - దుర్లభ జన్మను పొందిన యీ మానవులు చేస్తున్న ఘనకార్యం!!

సత్కర్మలు విడనాడి. గురువును దైవాన్ని విస్మరించి, నమ్మిన వారికి - నమ్ముకున్నవారికి ద్రోహం చెయ్యడమేగా, మానవజాతి యీ నాడు నిర్వహిస్తున్న మహో యజ్ఞం.

మాయా, మోహ మద మాత్సర్యాలతో ఈర్ష్యాద్వేషాలతో - కక్ష కార్పణ్యాలతో - తనని కన్నవారిని - తన తోడ బుట్టిన వారిని పీడిస్తూ ఐనవారికి ఆకులలో. కాని వారికి కంచాలలో విందులు చేస్తూ పాశవికంగా బ్రతికేవారి జన్మఉత్తమజన్మా."

సృష్టిలోని **84** లక్షల జీవరాసులను రక్షించవలసిన మానవజాతి - సర్వే జనాః సుఖినోభవంతు! లోకాః సమస్తా సుఖినోభవంతు!! అంటూ నినాదాలుచేస్తూ - యీ పుడమి పై పుట్టిన అన్య ప్రాణికోటి నాశనానికి - అహరహరము కృషి చేసే యీ నరజన్మ ఉత్తమ జన్మ ఎల్లా అవుతుంది!

మానవ జాతికి ఎంతో విశ్వాసంతో ఎంతో సేవచేస్తున్న జంతుజాతిని - వాటితో తమ అవసరం తీరిపోగానే నిర్దాక్షిణ్యంగా నాశనం చేసే యీ నరజాతి ఉత్తమమైనదా?

అందుకే యీ మానవ జాతి చేస్తున్న ఆగడాలకు విసిగి వేసారి అన్నమాచార్యులు వారు ఏమన్నారు.

ఏమన్నారు?

ఛీ!ఛీ!నరుల దేమి జీవనము?...

ఎక్కడి మానుష జన్మం బెత్తిన ఫలమేమున్నది?...

నానాటి బ్రతుకూ నాటకము - కానక కన్నది కైవల్యము" అంటూ అన్నమయ్యగారు ఆవేదన

చెందలేదా?

ఈ మానవ జాతి నీకు చేసిన అపకారం ఏమిటి? మీ యజమానులు మిమ్మల్ని ప్రేమగానే చూశారు కదా?

"అది అంతా - ప్రాణి కోటి మీద వారికి ప్రేమ ఉన్నదని, సాటి వారిని నమ్మించడానికి చేసే ప్రయత్నం.

నరజాతి నిన్ను ప్రేమగానే చూసుకుందిగా ఎందుకు నీకు యింతకోపం?

తగినంత కారణం వుంది. నా యజమాని కుటుంబానికి. నా జీవిత కాలమంతా - విశ్రాంత లేకుండా - సేవ చేశాను! వయస్సు ఉడిగింది. జీవితం ప్రొద్దు వాలిపోయింది. ముదిమి మీద పడింది. అంధత్వం దాపురించింది... ఉబ్బసంవ్యాధి వచ్చింది. ఆరోగ్యం నశించింది! రుగ్మతలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నాకు - దుర్లభమైన ఉత్తమ జన్మ నెత్తిన యీ మనుష్యులు - ముఖ్యంగా నా యాజమానులు చూపిన కృతజ్ఞత ఏమిటో నీకు తెలుసా?

తెలియదు!!

ఎవ్వరూ లేని చోట. దిక్కు మొక్కూ లేని చోట. ఎవ్వరికి నేను తెలియని చోట... నా చావు - నన్ను చావమని నడిరోడ్డుమీద వదిలి వెళ్ళారు. ఆకలితో దప్పికతో అలమటిస్తూ - చూపు కనిపించక దారి తెలియక అల్లాడుతున్న నాకు... మృత్యురూపంలో వచ్చిన లారీ - నా కష్టాలు కడతేర్చింది.

నేను మరణించానని బుజావైన తరువాత నా పేర జంతు రక్షణ సమితికి - భూరి విరాళాలు యిచ్చారు. బ్లాక్రాస్ అన్నారు! వృద్ధ జంతువులని రక్షించాలి! అంటూ జీవకారణ్య సంఘాలలో నన్ను గురించి - పత్రికా విలేఖర్లు, వీడియో గ్రాఫర్ల ముందర కన్నీరు మున్నీరు అయ్యారు.

కపటంతో... బూటకంతో అనుక్షణం యితరులను మోసం చేస్తూ తమని ఆత్మ వంచన చేరుకునే యీ నరజన్మ ఉత్తమ జన్మ ఎలా అవుతుంది!

జీవితమంతా ఇతరుల సేవలో... విశ్వాసంతో బ్రతికిన నన్ను - విశ్వాస హీనులు - కృతఘ్నులు పుట్టిన యీ కలియుగం నరజాతిలో - నన్ను పుట్టించవద్దని నా మనవి!


మరి మరు జన్మ సంగతి?

నాకు మరుజన్మ తప్పనిసరి అయితే - సుందరమైన పువ్వులతో సుగంధం వెదజల్లుతూ సర్వకాలాలూ ఫలించే - సమస్త జీవకోటికి సుఖం కలిగించే వృక్షంగా నన్ను పుట్టించండి - ఇదే మీరు నాకు యిచ్చే మహావరం!

జీవుడి మాటలు అందరికీ వచ్చాయి. బ్రహ్మ మనస్సు తేలిక అయింది. చిత్రగుప్తుడి చిట్టాలో మార్పు వచ్చింది!!

మరుక్షణం యీ భూమి మీద మరో కల్పవృక్షం వెలిసింది!

❋



## లెట్‌దెమ్ బార్క్

కాశ్మీరీ యాపిల్ లా వుండే కాశ్మీరీ అమ్మాయి ప్రీతీజింతా సంజయ్ అంటే పడి చస్తుంది. ఇద్దరికీ మధ్య 'లింకు' పెడుతూ కొన్ని పత్రికలు రాశాయి. ప్రీతి అది విని హాయిగా నవ్వుకుంటూ ఇదేం సరదా అండీ బాబూ నాకు లింకులున్నాయి. ఒకటికాదు చాలా అన్నీ రాయాలంటే సీరియల్ అయిపోతుంది. ఒక పుస్తకం చాల్దు. ఒకవేళ మామీద రాసి నాలుగైదు పైసలు సంపాదిస్తామంటే అయామ్ వెరీ వెరీ హ్యాపి. లెట్‌దెమ్ బార్క్! అంటోంది (జర్నలిస్టులు అరుస్తారని మాత్రం తెలుసుకుంది. కరుస్తారు కూడా!)